నాగరాజ శర్మ తెలుగు పద్యకవిత స్వీయ రచనలు

composed at amsterdam airport waiting for flight!

ఆటవెలది

విఘ్నరాజ ఘనత వేనోళ్ళ పొగడంగ
వశమె వేయి తలల వాడికైన
నాదుశక్తిచేతనైనంత భజియింతు
సరస కావ్య రచన శక్తి కొఱకు

కార్తికేయ దేవు ఘనకీర్తి వినుతింతు
వల్లి దేవసేన వల్లభుండు
తారకాంతకుండు తక్షకకులమూర్తి

దయను నన్ను బ్రోవు దనుజవైరి

అంబ నిన్ను గొల్వ ఆనందగుమది
శంభుదేవు రాణి శమనదాత్రి
లోకజనని నాదు లోభగుణముమాపి
కరుణతోని కావు కమలనయని

శివుని భజన సేయ చిత్తమెంతయు కోరె
కాశికాధిపతిని కానగానె
చంద్రచూడు మదిని చక్కగా ధ్యానింతు
నాదు జన్మ సరిగ నడచుగాను

పై నాలుగు విమానాశ్రయంలో వ్రాసినవి:

తేటగీతి:

ఆదిపూజ్యునిపూజింతుననఘకరుని
ఆదిదంపతులతొలియనుగుసుతుని
విశ్వగణపతినివిభునివిఘ్ననాథు
చిత్తమందునేతలుతును చెలిమితోడ

కార్తికేయుమదినిసరిగానుతలుతు
వల్లిదేవసేనానాథు వనజనయను
తారకఖలదైత్యఘునసంహారకరుని
వీరవరునిన్ కొలుతుని వ్వేళనేను

శంభుదేవునిమదిలోన చాలకొలుతు

ఫాలనేత్రునిపలుమారు ప్రస్తుతింతు
నాగభూషణునిత్యము నర్చనసలిపి
కాలచక్రమునందునే కలిసిపోదు !

శంభురాణినిసైతము సర్వకాల
మందునేతలతున్ గద ముందుగాను
అంబనన్నుగాచునెపుడు నలుపులేక
సర్వలోకరక్షకిఃగద సారసాక్షి

-- పై నాలుగు రచించిన తేది : 03/01/2017